ఉపాధ్యాయుడి కుటుంబానికి చేయూత

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 9: జాఫర్‌ఖాన్‌పేట ప్రభుత్వ పాఠశాలలో తెలుగు పండిట్‌గా పని చేస్తున్న ఉపాధ్యాయుడు మిట్టపెల్లి సదేశ్వర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి పీఆర్‌టీయూ టీఎస్ సంక్షేమ నిధి నుంచి రూ. లక్ష విలువైన చెక్కును ఆ సంఘం నాయకులు ఆదివారం అందించారు. ఓదెల మండలం నాంసానిపల్లిలో ఉంటున్న సదేశ్వర్ తల్లిదండ్రులకు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రు సురేశ్ , ప్రధాన కార్యదర్శి గండు కృష్ణమూర్తి, మండల అధ్యక్షుడు ముంజాల హరికృష్ణ ల ఆధ్వర్యంలో చెక్కు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అనుముల పోచయ్య, రాష్ట్ర కార్యదర్శి ఆకుల రమేశ్, సంఘం బాధ్యులు సదయ్య, కూచయ్య, మోత్కూరి నారాయణ, తదితరులు ఉన్నారు.

క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



స్పోర్ట్స్ అకాడమీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 9: విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు అన్నారు. నిమ్మనపల్లిలో నూతనంగా నిర్వహిస్తున్న పల్లవి మోడల్ పాఠశాలలో చేసిన స్పోర్ట్స్ అకాడమీని ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. పాఠశాలలో ప్రతి ఆదివారం ఈ అకాడమీ ద్వారా ఆసక్తి ఉన్న వారికి స్కేటింగ్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, క్రికెట్, ఖో-ఖో, ఆర్చరీ, స్విమ్మింగ్ లాంటి ఆటల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు కరస్పాండెంట్ తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం 7 నుంచి 11 గంటల వరకు వివిధ క్రీడల్లో శిక్షణ ఇస్తామని వివరించారు. ఆసక్తి గల వారు సెల్ 9676387766, 9849122772, 9676037766 లలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కరస్పాండెంట్ శోభారాణి, హెచ్ఎం వాణి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

టౌన్‌షిప్‌లో 'ఆనంద్ మేళా'

మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్‌లో గేమ్ ఆడుతున్న ఎన్టీపీసీ సీజీఎం

జ్యోతినగర్, ఫిబ్రవరి 9: 2025 ఎన్టీపీసీ యాజమాన్యం టౌన్‌షిప్‌లోని మహాత్మాగాంధీ స్టేడియంలో ఆదివారం రాత్రి ఆనంద్ మేళా వేడుకలు నిర్వహించింది. ఎన్టీపీసీ సీజీఎం చందన్‌కుమార్ సమంత హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ప్రముఖ మ్యూజిషియన్ అలీ మ్యాజిక్ షో, గుస్సాడీ నృత్యం అలరింప చేసింది. ఇక్కడ ఎన్టీపీసీ ఎన్‌బీసీ మెంబర్ బాబర్ సలీంపాషా, జీఎంలు, ఉన్నతాధికారులు. దీప్తి మహిళా సమితి సభ్యులు ఉన్నారు.

జీఎంలను కలిసిన ఉద్యోగ సంఘం నేతలు

రామగిరి, ఫిబ్రవరి 9 : ఆర్జీ -3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లును ఆదివారం సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు బీసీ సంక్షేమ సంఘం సకినాల సమ్మయ్య కొత్తగూడెం ఏరియా ఇన్చార్జ్ ఆర్జీ-3 డివిజన్ వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్, సుమన్ చోరేపల్లి నాగరాజు, ఏఎల్ఎఫ్ ఫిట్ సెక్రెటరీ శంకర్ దయాల్ శర్మ పాల్గొన్నారు.

గూడు చెదిరింది..కళ తప్పింది!

రామగుండం నగర పాలక సంస్థ రోడ్ల వెడల్పు పేరుతో గోదావరిఖనిలోని ప్రధాన వ్యాపార కేంద్రమైన లక్ష్మీనగర్‌లో కూల్చివేతలకు పూనుకుంది. దీంతో నిత్యం వినియోగదారులతో రద్దీగా కనిపించే లక్ష్మీనగర్ రోడ్లపై ఎక్కడపడితే అక్కడ శిథిలాలతో బోసి పోయి కనిపిస్తున్నవి. భవనాల కూల్చివేతలతో వ్యాపారులు ఖాళీ చేసి వెళ్లిపోయారు. రోడ్ల వెడల్పు, అనుమతులు లేవంటూ ఎక్కడికక్కడ కూల్చివేతలు చేపడుతున్నారే గానీ, ఇప్పటివరకు ఎక్కడ అభివృద్ధి జరిగిందని వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు నిత్యం జన సంచారంతో కళ కళ లాడే లక్ష్మీనగర్ ఇప్పుడు కళ తప్పడం చూసి వ్యాపారులు ఆవేదన చెందుతున్నారు.

-కోల్‌సిటీ, ఫిబ్రవరి 9

బీఆర్ఎస్ కార్యకర్త హఠాన్మరణం

విజయ్ కుమార్ (ఫైల్)

ధర్మారం,ఫిబ్రవరి9: గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కొడిపెల్లి విజయ్ కుమార్ (47) హఠాన్మరణంతో గ్రామంలో విషాదం ఏర్పడింది. విజయ్ కుమార్ పార్టీలో క్రియాశీల కార్యకర్త. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయ్ కారు డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. విజయ్ కుమార్ తన కుటుంబ సభ్యులతో నిద్రిస్తున్న సమయంలో శనివారం అర్ధరాత్రి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు దవాఖానకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తున్న సమయంలో గుండెపోటుతో మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు. కండ్ల ఎదుటే విజయ్ కుమార్ మరణించటంతో అతని భార్య పద్మ,కుమారులు సిద్దూ (13).లడ్డూ(7) భోరున విలపించారు. విజయ్ కు ఇల్లు మినహా ఎలాంటి ఆస్తిపాస్తులు లేక పోవటంతో గ్రామంలోని మాల కుల సంఘ సభ్యులు తలా కొంత డబ్బు లు పోగేసి ఆదివారం అంత్యక్రియ లు నిర్వహించారు. కాగా బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకు లు సింగిల్ విండో భారత స్వామి, మాజీ సర్పంచ్ జనగామ అంజయ్య, మాజీ ఉప సర్పంచులు మేకల రాజయ్య, సంకసాని సతీష్ రెడ్డి,గ్రామ శాఖ బీఆర్ఎస్ అధ్యక్షుడు పంజాల శ్రీనివాస్,పార్టి నాయకుడు సందినేని కొమురయ్య తదితరులు పరామర్శించి సంతాపం తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

మంథని రూరల్, ఫిబ్రవరి 9: రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పోలీస్, సివిల్ సప్లై అధికారులు ఆదివారం ఉదయం పట్టుకున్నారు. ట్రాలీ ఆటోలో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు నాగారం వద్ద సివిల్ సప్లై అధికారులతో కలిసి పట్టుకున్నట్లు ఎస్ఐ రమేశ్ వివరించారు. ట్రాలీలో 20 ప్లాస్టిక్ బ్యాగుల్లో 9 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభ్యమయ్యాయన్నారు. ఈ బియ్యాన్ని కాసు రాజు, కాసు ఓదెలు, డ్రైవర్ కుర్ర సమ్మయ్య లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కార్యవర్గం ఎన్నిక

శ్రీకాంత్‌గౌడ్

సుల్తానాబాద్, ఫిబ్రవరి 9 : సుల్తానాబాద్ మండల బ్రాస్‌బ్యాండ్ వర్కర్స్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం పట్టణంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు రాజయ్య అధ్యక్షతన ఎన్నికలు జరిగాయి. మండల అధ్యక్షుడిగా బుర్గు శ్రీకాంత్‌గౌడ్, గౌరవాధ్యక్షుడిగా పారుపెల్లి గుణపతి, సలహాదారుడిగా మొండయ్యగౌడ్, ఉపాధ్యక్షులుగా కొత్తూరి చంద్రబాలయ్య, కాలువల సమ్మయ్య, కార్యదర్శిగా ఎండీ జహంగీర్, సహాయ కార్యదర్శిగా మైలారం సంపత్, కోశాధికారిగా సీహెచ్ గోపాల్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా గుర్రం రాజేశం, కే.రవి, వీ మోహన్, ఎన్ శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్టీపీసీలో 3కే రన్‌వాక్

జ్యోతినగర్, ఫిబ్రవరి 9: ఎన్టీపీసీలోని ఫిట్‌నెస్ సెంటర్ ట్రూ ఫిట్ జిమ్ ఆధ్వర్యంలో యువత, విద్యార్థులకు యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కోసం ఆదివారం ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో 3కే రన్ అండ్ వాక్ కార్యక్రమం నిర్వహించారు. యువత పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు .గోదావరిఖని చౌరస్తా వరకు కొనసాగిన ఈ వాక్ అనంతరం ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రామగుండం నియోకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి హాజరై మాట్లాడారు. ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని సూచించారు. ఆరోగ్యమే అసలైన సంపద అని తెలిపారు. నిత్యం వ్యాయామం అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. ఇక్కడ ట్రూ ఫిట్ జిమ్ నిర్వాహకులు షకీల్, ముజామిల్, దాసరి రాజలింగు, ఫ్రాడ్రీన్‌తో పాటు గసిగంటి సుధాకర్, రాఘవరెడ్డి, సింగం కిరణ్, ఆముల సరణ్, తాజ్, అశోక్, ప్రణయ్, సనత్, వినయ్, సమీరా, అంజలి, గాయత్రి, నీలోఫర్, హుదా, తవస్వీ, మంజు, అతీయ ఉన్నారు.

ఆసనాలకు ఆటంకం

ఆసనాలు వేస్తున్న అభ్యాసకులు

పక్కన నిల్వ చేసిన సామగ్రి

జూలపల్లి, ఫిబ్రవరి 9 : జూలపల్లి సర్కార్ దవాఖాన ప్రాంగణంలోని యోగా కేంద్రంలో యోగాభ్యాసనకు ఆటంకాలు తప్పడం లేదు. దవాఖానలో మిగులు పనులు పూర్తి చేయకపోడంతో యోగ సాధకులు ఆసనాలు వేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఒక్కరికీ శారీరక, మానసిక, ఉల్లాసంతోపాటు సంపూర్ణ ఆరోగాన్ని అందించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య స్వస్థత కేంద్రాలకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో ఆయుస్మాన్ భారత్‌లో భాగంగా 'ఆరోగ్య స్వస్థత కేంద్రం' నిర్మించడానికి రూ. 6 లక్షలు మంజూరు చేసింది. శిక్షణ ఇవ్వడానికి ఒక్కో కేంద్రానికి ఒక మహిళను నియమించి నెలకు రూ. 6 వేతనం చెల్లించేందుకు నిర్ణయించింది. ఇక్కడ దాదాపు మూడేండ్ల క్రితం గుత్తేదారు పనులు మొదలు పెట్టి అసంపూర్తిగా వదిలేశాడు. దీంతో గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, రోగులు, ఇతరులు యోగాసనాలు, ధ్యానం, వ్యాయామం చేసుకోలేక అవస్థలు పడుతున్నారు. అసంపూర్తి పనులతో ప్రజారోగ్యం కాపాడాలన్న ప్రభుత్వం ఆశయం నెరవేరడం లేదు. గుత్తేదారు భవనంలో ఫ్లోరింగ్, మరుగుదొడ్డి, తాగునీరు, విద్యుత్ పనులు పూర్తి చేయలేదు. ఆ అసంపూర్తి భవనంలో ఓ పక్కన దవాఖాన మందులు, ఫర్నిచర్ నిల్వ చేయగా, మరో పక్క రోజూ ఉదయం పూట ధ్యానం, యోగాసనాలు సాధన చేయడానికి వచ్చే వారికి ఇబ్బందులు తప్పడం లేదు. ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మిగులు పనులు పూర్తి చేయించాలని గ్రామస్తులు కోతున్నారు.

విద్యార్థుల ప్రతిభ

మొదటి బహుమతి సాధించిన శ్రీజని

జూలపల్లి, ఫిబ్రవరి 9 : ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో కాచాపూర్‌లోని శ్రీసాయి వివేకానంద విద్యాలయం విద్యార్థులు సత్తా చాటారు. కరీంనగర్‌లో 'రైజింగ్ నాలెడ్జ్ ఎడ్యుకేట్ సొల్యూషన్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోటీల్లో 4 వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లాస్థాయిలో సందనవేని హర్షిత్ రెండో స్థానం, నారగోని భాగ్యశ్రీ మూడో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా వారికి నిర్వాహకులు శ్రీనివాస్, సిద్దార్థ, పాఠశాల కరస్పాండెంట్ గోనె పర్శరాములు బహుమతులు అందజేసి అభినందించారు.

'శ్రేష్ఠ'కు ఫస్ట్ ప్లేస్

మంథని, ఫిబ్రవరి 9: పట్టణంలోని శ్రేష్ఠ స్కూల్ ఐదో తరగతి విద్యార్థి ఎస్ శ్రీజని జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించారు. కరీంనగర్‌లో రైసింగ్ నాలెడ్జ్ ఎడ్యుకేషన్ సొల్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో శ్రేష్ఠ పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థిని శ్రీజని జిల్లా స్థాయిలో మొదటి బహుమతి, ఒకటో తరగతి విద్యార్థి హిమన్సీ తృతీయ బహుమతి సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

నవ వధువుకు సాయం

జూలపల్లి, ఫిబ్రవరి 9 : జూలపల్లిలో నిరుపేద కుటుంబానికి చెందిన నవ వధువు ఉప్పుల సాహిత్యకు 'నేనున్నా' స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఈ క్రమంలో సంస్థ సభ్యులు రూ. 10 వేలు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులకు యువతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లోక రవీందర్‌రెడ్డి, పొలవేని సతీశ్, తాజొద్దీన్, అబ్దుల్ రహమాన్, ఇమ్రాన్, సాయి, శ్రీధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

పాస్‌పోర్టు పోయింది

★చెన్నమల్ల సంతోష్ S/o. వేణుగోపాల్, గ్రా॥ రాజరాంపల్లి, మం॥ పెగడపల్లి జగిత్యాల జిల్లా. నా పాస్‌పోర్టు నాయొక్క ద్విచక్ర వాహనం పై రాజరాంపల్లి నుండి పెగడపల్లికి వెళ్తుండగా మార్గ మధ్యలో పడి పోయింది. పాస్ పోర్ట్ నెం॥ T6143455 దొరికిన వారు సంప్ర॥ 9550063982, 7095289534 (తగిన పారితోషికం ఇవ్వబడును.)

NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

కమాన్‌పూర్ : జూలపల్లిలోని మూర్తి విద్యాలయంలో పూర్వ విద్యార్థులు

ముత్తారం : అడవిశ్రీరాంపూర్ హైస్కూల్ 1993-94 బ్యాచ్ విద్యార్థులు

అ'పూర్వ' సమ్మేళనాలు

జిల్లాలోని పలు పాఠశాలల్లో పూర్వ విద్యార్థులు సమ్మేళనాలు ఏర్పాటు చేసుకున్నారు. వృత్తి, ఉపాధి రీత్యా వివిధ ప్రాంతాల్లో స్థిర పడిన వారంతా మళ్లీ ఒక్క చోటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ రోజంతా ఆనందంగా గడిపారు. తరగతి గదుల్లో తాము చేసిన అల్లరి చేష్టలు, చిలిపి పనులు నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం తామేం చేస్తున్నం.. ఎక్కడ ఉంటున్నామనే విషయాలను పరస్పరం పంచుకున్నారు. తమకు చదువు చెప్పిన గురువులను సన్మానించారు.

కమాన్‌పూర్/ముత్తారం/యైటింక్లయిన్ కాలనీ, ఫర్టిలైజర్ సిటీ, ఫిబ్రరి9

ఫర్టిలైజర్‌సిటీ: తిలక్‌నగర్ కాకతీయ విద్యానికేతన్ స్కూల్ పూర్వ విద్యార్థులు

యైటింక్లయిన్ కాలనీ : శారదా విద్యానికేతన్ పూర్వ విద్యార్థులు

నేటి నుంచి భాగ్యనగర్ రైలు తాత్కాలికంగా రద్దు

- తరచూ రద్దుతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

ఓదెల, ఫిబ్రవరి 9: సికింద్రాబాద్- సిర్పూర్‌కాగజ్‌నగర్‌ల మధ్యన నడిచే భాగ్యనగర్ రైలు (17233- 17234)ను సోమవారం నుంచి 11రోజుల పాటు (ఈ నెల 20 వరకు)తాత్కాలికంగా రైల్వే అధికారులు రద్దు చేశారు. ఈ రైలును పలు చోట్ల ఆధునీకరణ పనుల పేరిట తరచూ రద్దు చేస్తూ వస్తున్నారు. పండుగుల వేళ, ఇతర ముఖ్య రోజులలో ఈ రైలును అధికారులు రోజులు, నెల పాటు రద్దు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. సిర్పూర్ కాగజ్‌నగర్ నుంచి సికింద్రాబాద్, హన్మకొండ, వరంగల్, కాజీపేట, యాదాద్రికి వెళ్లడానికి ఉదయం వేళ ఈ ప్రాంత ప్రజలకు ఈ రైలే సౌకర్యంగా ఉంటుంది. ఈ రైలు ఉదయం సికింద్రాబాద్‌కు వెళ్లి తిరిగి రాత్రి సిర్పూర్‌కాగజ్‌నగర్‌కు వస్తుంది. దీంతో ప్రభుత్వ, ప్రైవేట్ పనులతో పాటు ఆసుపత్రులకు వెళ్లే వారికి ఈ రైలు ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాంటి ఈ రైలును రైల్వే అధికారులు వివిధ కారణాలతో తరచూ రద్దు చేస్తుండడంతో ప్రజలు నిరసన వెలిబుచ్చుతున్నారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధుల వైఖరి పై ప్రజలు మండిపడుతున్నారు. అసలే అవసరాలకు అనుగుణంగా రైళ్లు లేవని ప్రజలు వాపోతుండగా, ఉన్న రైళ్లు ఎప్పుడు నడుస్తాయో, ఎప్పుడు రద్దు అవుతాయో తెలియని అయోమయ పరిస్థితులు నెలకొని ఉన్నాయని ప్రజలు అంటున్నారు.

కేటీఆర్‌ను కలిసిన మాజీ కార్పొరేటర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో రజిత-రవీందర్ దంపతులు

కోల్‌సిటీ, ఫిబ్రవరి 9: నగరంలోని 12వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొడ్డు రజిత-రవీందర్ దంపతులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఆదివారం కలిశారు వారి 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో కేటీఆర్‌ను కలిసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఇక్కడ బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఉన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

జ్యోతినగర్, ఫిబ్రవరి 9: రామగుండం ఎన్టీపీసీ విశ్రాంతి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం టౌన్‌షిప్‌లోని విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగింది. విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం, ఎన్టీపీసీ మజ్దూర్ సంఘం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎన్టీపీసీ ఎన్‌బీసీ మెంబర్ బాబర్ సలీంపాషా హాజరై మాట్లాడారు. ఎన్టీపీసీ ఎజీఎం హెచ్ఆర్ బిజోయ్‌కుమార్ సిక్దర్, డీజీఎం ప్రవీణ్‌చైదరి, ఆదేశ్ పాండే, విశ్రాంతి ఉద్యోగుల సంఘం(రెవా) అధ్యక్షుడు ఆకుల రాంకిషన్, ప్రధానకార్యదర్శి ముత్యాలు, తేరా వీరయ్య, కొలిపాక సుజాత, ఎన్టీపీసీ రెవా కార్యవర్గ సభ్యులు తిరుమల సురేందర్, చెప్యాల శ్రీపతిరావు, దుర్గం నర్సయ్య, రాంనారాయణ, దేవలాలయ్య, అడెల్లి వెంకటేశ్వర్లు ఉన్నారు.

ప్రేమించిన యువతి పెళ్లికి నిరాకరించిందని..

ధర్మారం, ఫిబ్రవరి 9: తాను ప్రేమించిన యువతి పెళ్లికి నిరాకరించడంతో ఖానంపల్లికి చెందిన గడ్డం అజయ్ (22) ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ లక్ష్మణ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఓ యువతిని అజయ్ కొంత కాలంగా ప్రేమిస్తున్నాడు. పెళ్లికి సదరు యువతి నిరాకరించడంతో మనస్తాపానికి గురైన అజయ్ గత నెల 29న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు అతడిని చికిత్స కోసం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించి చికిత్స చేయిస్తున్నారు. పరిస్థితి విషమించి ఆదివారం చనిపోయాడు. తండ్రి గడ్డం ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సుద్దాలలలో వైద్య శిబిరం

సుల్తానాబాద్‌రూరల్, ఫిబ్రవరి 9: సుద్దాల గ్రామానికి చెందిన లలితమ్మ, రాజేశ్వర్ రావు 20వ వర్ధంతి సందర్భంగా ఆదివారం కరీంనగర్ మెడికవర్, మంచిర్యాల మెడిలైఫ్ దవఖానాలు సంయుక్తంగా గ్రామంలో ఉచిత వైద్య శిరం ఏర్పాటు చేశాయి. ఇందులో దాదాపుగా 350 మందికి వైద్యులు నాగరాజు,తహా, శ్రీకాంత్, దివ్య, కుమారస్వామి, కిరణ్ కుమార్ వైద్య పరీక్షలు చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, జిల్లా గ్రాంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, నాయకులు ఉన్నారు

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కరాటే పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు

సుల్తానాబాద్, ఫిబ్రవరి 9 : హైదరాబాద్‌లో న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ చీఫ్ ఆర్గనైజర్ పీవీ శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగిన నాలుగో అంతర్జాతీయ కరాటే అండ్ కుంగ్‌ఫూ పోటీల్లో సుల్తానాబాద్‌లోని విజ్జాన్ స్కూల్‌తో పాటు పెద్దపల్లి మైనార్టీ రెసిడెన్షియన్ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభను చూపి పలు పతకాలు సాధించారని మంకీ ఫిస్ట్ కుంగ్ ఫూ అకాడమీ మాస్టర్ జి.సతీష్ తెలిపారు. వివిధ విభాగాల్లో హర్షవర్ధన్, అభినయ్, శ్రీహనీ, షహీన్, హరిణి, శ్రీహిత, అశ్విత, విష్ణిష్, సాయికార్తీక్, తాండ్ర శ్రీహర్షిణి పలు పతకాలు సాధించారని వివరించారు. వీరిని పాఠశాల యాజమాన్యంతో పాటు పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

దూర విద్య కేంద్రాన్ని కొనసాగించాలి

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 9: గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎస్‌డీఎల్‌సీఈ అధ్యయన కేంద్రాన్ని పాత పద్ధతిలోనే కొనసాగిం చాలని ఫైట్‌ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌ను ప్రకట నలో కోరారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ దేశవ్యాప్తంగా తీసుకువచ్చిన నిబంధనలలో యూనివర్సిటీ పరిధిలో ఉన్న కళాశాలలో రెగ్యు లర్, డిస్టెన్స్ కోర్సులు నిర్వహించాలని పేర్కొన్న జీవోతో ఉన్నత విద్య పేద విద్యార్థులకు అందని ద్రాక్షలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని 21 సెంటర్లలో పనిచే స్తున్న దాదాపు 50మంది కౌన్సిలర్లు ఉపాధిని కోల్పోయి రోడ్డున పడుతారని పేర్కొన్నారు. స్థాని కంగా ఉన్న పరిశ్రమల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఈ అధ్యాయన కేంద్రంలో చదివి పదోన్నతులు పొందారని గుర్తు చేశారు.

హన్మకొండకు తరలిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

సమావేశానికి వెళ్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

ధర్మారం,ఫిబ్రవరి9: మండల కేంద్రంలోని సలాంద్రి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు హన్మకొండ జిల్లా కేంద్రానికి తరలి వెళ్లారు.హన్మకొండలో ఆదివారం వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ ఇన్‌స్టాలేషన్-క్యాబినెట్ సమావేశం నిర్వహించారు. ధర్మారం నుంచి సభ్యులంతా అసోసియేషన్ తరపున అక్కడకు వెళ్లారు. .తరలివెళ్లిన వారిలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లి స్వామి, ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగయ్య, కోశాధికారి దేవి పోచయ్య, ఇంటర్నేషనల్ కార్యవర్గ సభ్యులు ద్యాగటి కొమురయ్య,, గోనె సత్యం,పులి విట్టల్, బైకని కుమార్ ఉన్నారు.